నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 20 మార్చి 2024 10 పేజీలు





# అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా ఎస్ఆర్ఎస్పీ క్వార్టర్స్

సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేశ్

- ఏళ్ల తరబడి నిరుపయోగంగా గృహాలు
- గంజాయి, మద్యం సేవించుటకు నిలయం
- రెచ్చిపోతున్న పోకిరీలు...
- లోపించిన ఎస్ఆర్ఎస్పి అధికారుల పర్యవేక్షణ

2 లో



# గోడ కూలి బాలుడు మృతి



**సూర్య మేడిపల్లి**

ప్రమాదవశాత్తు గోడ కూలీ బాలుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నూతనంగా నిర్మిస్తున్న ఒక పౌల్ట్రీఫామ్‌లో పనిచేస్తున్న డ్రైవర్ కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి వాహనాన్ని గోడకు తగిలించటంతో గోడకూలి గోడ నీడలో కూర్చున్న సంపంగి గణేష్ (04) బాలుని తలపై గోడపడటంతో బాలుని తల నుజ్జునుజ్జు అయి మృతి చెందాడు. బాలుని తల్లి సంగీత పిర్యాదు (మిగతా 2లో)

# పేకాట రాకెట్ గుట్టు రట్టు

- 10 మందిని పట్టుకొన్న సీపీ టాస్క్ ఫోర్స్ టీమ్
- రూ.14.48 లక్షల నగదు, సెల్ ఫోన్‌లు స్వాధీనం

2 లో

సూర్య-గోదావరిఖని







# నెమలిని హతమార్చిన కేసులో ఇద్దరి అరెస్ట్

- తుపాకీ, 34 తూటాల స్వాదీనం
- జగిత్యాల డిఎస్పి రఘు చందర్



**సూర్య జగిత్యాల/ పెగడపల్లి**

జాతీయ పక్షి నెమలిని హత మార్చిన కేసులో మల్యాల మండలం లక్ష్మీదేవి పల్లికి చెందిన నలువాల సత్యనారాయణ, మల్యాలకు (మిగతా 2లో)



## నేటి నుండి ధర్మపురి
# లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య ధర్మపురి**

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొనియాడుతున్న ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో నేటి నుండి ఏప్రిల్ 1 వరకు 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. నేడు స్థానిక చింతామణి చెరువు కట్ట వద్ద వరాహ తీర్థము, పుట్టబంగారం, 21 బుధవారం గోదూలి ముహూర్తమున స్వామివార్ల కళ్యాణం, 22 శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఊరేగింపు సేవ, 23 శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఊరేగింపు సేవ, 24 ఆదివారం శ్రీ పాత (యోగ) నరసింహ స్వామి (మిగతా 2లో)



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకోవాలి

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ సౌకర్యాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, వీణవంక**

గర్భిణీలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మంగళవారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో



ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. మహిళలకు ప్రత్యేకంగా నిర్వహి స్తున్న వైద్య పరీక్షలపై సిబ్బందిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రుల్లోకి వెళ్లి అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకోవాలని ఈ మేరకు అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నార్మల్ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమయపా లన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఐపి



వార్డు, ఆపరేషన్ థియేటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిల్లో సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు, మెడికల్ ఆఫీసర్ కీర్తన, సిహెచ్ఓ సాజిత్ హుస్సేన్, మహిళా వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా నిబంధనల ప్రకారం నడుచుకోండి

**- ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులంతా నిబం ధనల ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వివిధ పథకాల కింద ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనుల పై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసరమైన విద్యుత్తు, తాగునీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సిపిఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ రాయితీ

**- సీఈఓ సిద్ధాంత్ లోహియా**

**సూర్య చిగురు మామిడి....**



చిగురుమామిడి మండలం బొమ్మనపెల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్నట్లు లోహియా ఏడి బుల్ ఆయిల్ లిమిటెడ్ సిఈఓ సిద్ధాంత్ లోహియా తెలిపారు. మంగళవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మన పల్లిలోని రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సాంప్రదాయ పంటలు కాకుండా పంటలను మార్పిడి చేసి అధిక లాభాలను పొందే ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయాలన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 1700 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తము రాయితీ కింద ఎకరానికి 4200 అయితే అందిస్తున్నట్లు డ్రిప్పు ఎకరాలకు ఎస్సీ ఎస్టీలకు 100% చిన్న సహాకారు రైతులకు 90 శాతం బీసీలకు 80 శాతం రాయితీ అందిస్తున్నట్లు అన్నారు. అల్పా మొక్కలు కావలసిన రైతులు ఫీల్ ఆఫీసర్ మేదరవేణి ప్రవీణ్ కుమార్ ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిచొనల్ మేనేజర్ విజయ్ కుమార్ బొమ్మనపల్లి రైతులు కత్తుల రమేష్,ముత్యాల కొమురయ్య, తోట శ్రీనివాస్,దరి పెల్లి సంపత్, బండి రాజు,దుడ్డెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీషిర్డి సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు అవదానుల దత్తాత్రేయశర్మ, అనంత రామశర్మ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థాపిత విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, దత్తాత్రేయస్వామి వారిపూజ, సాయిబాబా వారికి పంచామృత స్నానం, పాలాభిషేకం లను సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా జరిపారు. గణపతి హోవనము, నవగ్రహ హవనము, వాస్తు హవనము నూతనంగా నిర్మించిన వంటశాల భవనంలో నిర్వహించి భవనాన్ని ప్రారంభించారు. కాకడ్ హారతి, మంత్ర పుష్పం నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. శ్రీ శివరామకృష్ణ భజన మండలి, శ్రీరామానంద భజన మండలి, శ్రీభవానిశంకర భజన మండలి, రామాంజనేయ భజన మండలిల ఆధ్వర్య ంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, పలువురు వివిధ పార్టీల నాయకులు, శ్రీషిర్డి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శాతవాహన వికల్పలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య శాస్త్ర విభాగం, ఆధ్వర్య తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ల సౌజన్యంతో నిర్వహించబడిన శాతవాహన వికల్ప కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజురాబాద్ వాణిజ్యశాస్త్ర విభాగపు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారని కళాశాల ప్రిన్సిపల్ డా.పి ఇందిరా దేవి తెలిపారు. శాతవాహన వికల్ప కార్యక్రమంలో వ్యాస రచన, జస్ట్ ఏ మినిట్, క్విజ్, నృత్యం, రంగోలి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. రంగోలి పోటీలో కళాశాల విద్యార్థులు మధులత, నిఖిత తృతీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయిలో ప్రదర్శించుటకు ఎంపికైనారు. ఈ సందర్భంగా ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. ఇందిరా దేవి, గొడిశాల పరమేశ్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి లక్ష్మీ నరసింహమూర్తి, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు డా. గంగిశెట్టి శ్రీనివాస్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా. దినకర్, అధ్యాపకులు ఎస్. మధు, ఉదయ శ్రీ, చారి, సమ్మయ్య, రాజ్ కుమార్, రమేష్, స్వప్న, స్వరూప, బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- ఎస్ఐ బండి రాజు**

**సూర్య చిగురు మామిడి**



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై బండి రాజు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరిం చాలని అన్నారు. 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లేవారు తప్పకుండా తగిన ధ్రువపత్రాలు వెంట ఉండాలని అన్నారు లేని ఎడల నగదు సీజ్ చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని రాజేష్ తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరా విద్వేషపూరిత రెచ్చగొట్టి సందేశాలు పోస్ట్ చేసిన వారిపైన గ్రూప్ అడ్మిన్ ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఎన్నికల నియమావళికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకుంటూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ రాజేష్ అన్నారు

## బెల్ట్ షాపు యజమాని పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన మడికొండ రాజు ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు మద్యం అమ్ముతుండడంతో అటు వైపు గస్తీ కి వెళ్లిన పోలీసులు తనిఖీ చేయగా 2 వేల విలువ గల మద్యం దొరకడంతో స్వాధీన పరచుకుని షాప్ నిర్వహాకునికి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి మంగళవారం తెలిపారు.

## సై అంటున్న పందెం కోడి పుంజులు వీటి ధర తెలిస్తే బిత్తరపోతారు

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలో పందెం కోళ్ళు విక్రయిస్తున్న సంచార జాతులు పందెం కోడి పుంజుల ధర తెలిస్తే బిత్తర పోతారు శంకర పట్నం మండలం కేశవపట్నం శివారులో సంచార జాతుల కుటీరంలో పందెం కోళ్ళు సై అంటూ పోటీ పడ్డాయి... మహారాష్ట్రకు చెందిన ఆయుర్వేద వనమూలికలు విక్రయించే సంచార జాతులు కేశవపట్నం శివారులో ఆల్ ఫ్రెండ్ నోబుల్ స్కూల్ ఎదురుగా గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. మండలానికి చెందిన పలువురు పందెం కోళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. ఒక్కో పందెంకోడి ధర 4000 చెప్పడంతో బిత్తర పోయి కేశవపట్నం కు చెందిన ఓ వ్యక్తి 3,500 కు పందెం కోడిని పెంపకం కోసం కొనుగోలు చేశారు. మరి కొంతమంది పందెంకోడి నీ తినేందుకు ఆసక్తి చూపారు. ధర ఎక్కువ అవడంతో బిత్తర పోయి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

## జాతీయ యోగ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 19 నుండి 23 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హుబ్లీలో జరుగు 48వ జాతీయస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్లో పాల్గొనుటకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టుకు యోగా క్రీడాకారులు ఎంపికైనట్టుగా కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కరీంనగర్ లోని మానేరు ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన చరణ్ తేజ, ఎం. శకుంతల, శ్రీనిధి (కరీంనగర్), ఆమని (సుల్తానాబాద్), ఆర్. శ్రీనివాస్ (పెద్దపల్లి), హసీనా బేగం, బి. వెంకటేశం (గోదావరిఖని) యోగా క్రీడాకా రులు అత్యున్న ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి లో పాల్గొను చున్నట్లుగా తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జాతి స్థాయిలో పథకాలు సాధించాలని రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాల మనోహర్ కుమార్లు తెలిపారు. జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, యోగా శిక్షకులు ఉప్పాల శ్రీనివాస్, విజయ్ కుమార్, మనోజ్, వి. కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి తదితరులు వీరి ఎంపిక పట్ల హర్షం వ్యక్తపరిచారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 20 మార్చి 2024



# కవిత అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం

**– జెడ్పీ చేర్ పర్సన్ దావ వసంత**

**సూర్య జగిత్యాల**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం అని జెడ్పీ చేర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో మంగళవారం జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, డాక్టర్ సంజయ్, జిల్లా బిఆర్ యస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు లతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ మోడీ హైదరాబాద్ రాగానే వెంటనే ఈడి వచ్చిందన్నారు. ఉద్యమ నాయకులు కెసిఆర్ ప్రతిష్ట ను దెబ్బ కొట్టడం బీజేపీ లక్ష్యం అని విమర్శించారు. సుప్రీమ్ కోర్టులో కేసు వుండగానే ఎలాంటి ముందస్తు నోటీస్ లేకుండా అరెస్ట్ చేశారన్నారు. ఎన్నికల ముందే అరెస్ట్ అనేది ఎన్నికల స్టంట్ అన్నారు. ఈడి మోడీ జేబు లో సంస్థ అని విమర్శించారు. బిజెపి అధికారం లో ఉండగా ఉత్తమ పార్లమెంట్ అవార్డ్ తీసుకున్న మహిళ ఎంపి కవిత అని గుర్తు చేశారు. బిజెపి లో చేరితే ఎలాంటి కేసులు ఉన్నా వాషింగ్ పౌడర్ నిర్మా లా స్వచ్ఛం గా మారుతారు అన్నారు. జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని మోడీ ఈడి నీ వాడుతున్నారన్నారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. కవిత నిర్దోషి అని, కావాలని అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ కవిత అక్రమ అరెస్ట్ ను తీవ్రం గా ఖండిస్తున్నాం అన్నారు. ఎన్నో దపాలుగా కవిత ను ఈడి ప్రశ్నించారు వారు సమాధానం కూడా చెప్పారని తెలిపారు. మోడీ అధికార బలం తోనే ఈడి అక్రమ అరెస్ట్ చేపించారని, కవిత అరెస్ట్ లో ఎలాంటి చట్ట పరమైన ఆధారాలు లేవన్నారు. ప్రజలు,న్యాయం కవిత పక్షాన ఉంది. జగిత్యాల ప్రజల పక్షాన కవితకి సంఘీభావం తెలుపుతున్నానన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**– జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు వారి ప్రచారం కోసం అవసరమైన అనుమతులు పొందాలని, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదు అని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట కాలనీకి చెందిన ఆల్లేశ్వరం శంకర్ (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్లమయ్య గుట్ట కాలనిలో నివాసం ఉంటు శంకర్ వడ్రంగి కూలీగా పనిచేస్తున్నాడు. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి ఉరేసుకుని వేలాడుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శంకర్ కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని తెలిసింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితునికి రెండు రోజుల జైలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములు పల్లె గ్రామానికి చెందిన ఎం. అజయ్ (23) ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గొల్లపల్లి రోడ్ లో జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు తనఖీ లు నిర్వహిస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పరిమితికి మించి మందు సేవించి ఉన్నట్లు నిర్ధారించారు. సదరు వ్యక్తి సంబంధిత పోలీస్ అధికారిపై అనుచితంగా ప్రవర్తించడంతో నిందితున్ని కోర్టులో మంగళవారం ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ జి కరుణాకర్ నిందితుడు ఎం అజయ్ కు రెండు రోజుల పోలీస్ కస్టడీ కి ఆదేశాలు జారీ చేశారు.

## అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణములోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో టీ బీసీ జేఏసీ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు జర్నలిస్టు ఇట్టే సురేందర్–లత దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు,పిల్లలకు అన్నదానం,వస్త్ర దానాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, డాక్టర్ హరి విక్రమ్,ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్ శివశంకర్, పూజారి రుద్రంగి గోపాలకృష్ణ, జర్నలిస్టులు బండ స్వామి ,సంపూర్ణ చారి, అలిశెట్టి మదన్, బీసీ జేఏసి జిల్లా,డివిజన్,నియోజకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎల్లమ్మ పట్నాల ముగింపు కార్యక్రమాలలో ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే ను ఘనంగా శాలువా తో సన్మానించారు. అంతకుముందు అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఆనంతరం చింతకుంట లో మరణించిన వేముల కరుణాకర్ కుటుంబం ను, అంబారిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ భార్య అనారోగ్యం తో మరణించగా ఆయనను పరామర్శించి ఓదార్చారు. ఆయనతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, నాయకులు గోపిడీ ధనంజయ రెడ్డి, కున సులోచన – శ్రీనివాస్,అనంత రెడ్డి, వర్ధినేని లింగా రావు, బాజాజ్ మహేష్, పుంద్ర నారాయణ రెడ్డి, వాకిటి రాజారెడ్డి, గడ్డం స్వామి రెడ్డి , శంకర్, శేర్ నర్సరెడ్డి తదితరులు ఉన్నారు.

## శుచి, శుభ్రత పాటించాలి

**- మున్సిపల్ కమిషనర్ తిరుపతి**

**కోరుట్ల టౌన్**



కోరుట్ల పురపాలక సంఘం లో మంగళవారం వాటర్ ప్లాంట్ల యజమానులతో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాటర్ ప్లాంట్ యజమాని తన వాటర్ ప్లాంట్ యందు పరిశుభ్రతను పాటించడమే కాక పరిశుభ్రంగా ఉన్న వాటర్ బాటిల్స్ ను ఉపయోగించాలని తెలపడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ప్లాంట్ యందు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని వారు ప్రజలకు సరఫరా చేసే నీటి యొక్క టీడీఎస్ వాల్యూ ప్రతిరోజు చెక్ చేయాలని తెలపడం జరిగింది. ప్రతి వాటర్ ప్లాంట్ నందు ఐ.ఎస్.ఐ లైసెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,వాటర్ ప్లాంట్ల యజమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం సారంగపూర్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. రేచపల్లి మ్యాడరాం తండా బి ఆర్ ఎస్ యువకులు 30 మంది రంగపేట గ్రామ సర్పంచ్ బెక్కం జమున తో పాటు 20 మంది యువకులు, రంగపేట వద్దెర కాలనీ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెపు చిన్నరెడ్డి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దండుగుల రమేష్, 10 యువకులు కాంగ్రెస్ పార్టీలో చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ బుఖ్య సరళ, రంగపేట ఎంపీటీసీ విమల సుధాకర్, ఉప సర్పంచ్ రామడుగు రవి, మానాల రమణ, రేచపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రసాద్, సీనియర్ నాయకులు తిరుపతి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దండుగుల లవన్, పల్లెపు నరేష్, బొదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారీ శక్తి ఐక్యమై రాహుల్ కు బుద్ధి చేపుతాం

**సూర్య- కోరుట్ల**



ఇటీవల రాహుల్ గాంధీ నారీ శక్తి గురుంచి మాట్లాడిన వాక్యాలను భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ తరుపున కందిస్తున్నట్లు రాష్ట్రా అధికార ప్రతినిధి నీలి గాయత్రి తెలిపారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ శక్తి యొక్క గొప్పతనం తెలియ కుండా ఎగతాళి గా మాట్లాడారు. అలనాడు శక్తి అసురులను వధించి స్వేచ్ఛ ను కల్పించినట్లు గా భారత నారీ శక్తి ఐక్యమై కాంగ్రెస్స్ పార్టీకి, రాహుల్ గాంధీ కి బుద్ధి చేపుటకు విశ్వ గురువు,నారీ శక్తీ కి పూజారి గా ఉండి తన ప్రాణాలను సైతం శక్తి కోసం అంకితం చేస్తా అని ప్రకటించిన నరేంద్ర మోడీ నీ తిరిగి గెలిపించి తీరుతామని యావత్ నారీ శక్తీ ఎదురు చూస్తున్నారని,తమ ఓటు హక్కు ను ఈ సారి శక్తీ కి అంకితం చేసి రాహుల్ గాంధీ కి శక్తి సత్తా రుచి చూపాలని రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి నీలి గాయత్రి,జిల్లా కార్యదర్శి , పూర్ణిమ చౌదరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మమత, ప్రియాంక, లతా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం



**సూర్య -కోరుట్ల**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు అన్నారు. మంగళవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ నర్సింగరావును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అల్లాడి శ్రీనివాస్, కోటగిరి ప్రసాద్ ,లింగ ఉదయ్, నేతి శ్రీకాంత్ ,రంజిత్ ,మంచాల మహేష్ ,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 20 మార్చి 2024




# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ దరఖాస్తుల గడువు పెంపు

**- జీఎం లు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి శిక్షణ పొందడానికి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30 వ తేదీ వరకు పెంచినట్లు ఆర్జీ-3 ఏరియా జిఎం నరేంద్ర సుధాకర రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సింగరేణి పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ పెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మొటాలజీ(మహిళలకు మాత్రమే ), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30 వ తేదీ వరకు పెంచినట్లు వారు తెలిపారు. కాస్మొటాలజీ కోర్సు కు ఏలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదో తరగతి పాసై ఉండాలన్నారు. ఒక్కొక్క బ్యాచ్ లో 20 మందికి శిక్షణ ఇవ్వబ డుతుందని అన్నారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలకు చెందిన 18 నుంచి 42 ఏళ్ల వయసున్న నిరుద్యోగ యువతీ, యువకులు తమ దరఖాస్తులను సమీప ఎంవీటీసీ కార్యాలయం నందు ఈ నెల 30వ తేదీ లోపు సమర్పించాలని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని ఆర్జీ-3, ఏపీఏ పరిసర గ్రామాల యువతీ, యువకులు సద్విని యోగం చేసుకోవాలని జిఎంలు తెలియజేశారు.

# మొక్కల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మొక్కల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నర్సరీలో, పల్లె ప్రకృతి వనాలలో ఎండిపోయిన మొక్కలను వెంటనే రిప్లేస్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని రాణాపూర్ గ్రామం లోని నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. వేసవి కాలం నేపథ్యంలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, రాబోయే వానకాలం నాటికి హరితహారం క్రింద గ్రామాలలో నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం అవసరమైన మేర మొక్కలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. నర్సరీలో ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించేందుకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, మొక్కల బ్యాగ్ లైన్ అలైన్మెంట్, ఖాళీ బ్యాగులలో విత్తనాలు, మొక్కల కటింగ్స్ పెట్టడం, నర్సరీ బోర్డ్, గేట్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, మొక్కలకు సరిగ్గా వాటరింగ్ చేయాలని ఆదేశించారు. అనంతరం జయ్యారం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో శశికళ, మండల పంచాయతీ అధికారి షబ్బీర్ అలీ, రామగుండం మండలం విద్యాశాఖ అధికారి, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా

**- ట్రినిటి డిగ్రీ పీజీ కళాశాలలో యువ ఉత్సవ్...**





**సూర్య-పెద్దపల్లి రూరల్**

ట్రినిటీ డిగ్రీ పీజీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు వీడుకోలు పలుకుతూ యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా కేరింతలు వేస్తూ వేసిన స్టెప్పులు పలువురుని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ఫౌండర్ అఫ్ ట్రినిటీ గ్రూప్ అఫ్ ఇంస్టిట్యూషన్స్ దాసరి మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ , యూనివర్సిటీ కాలేజీ శాతవాహన యూనివర్సిటీ డా. డి హరికాంత్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ,స్కిల్స్ పై పట్టు సాదించాలని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు . ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి ముఖ్య లక్షణం సెల్ఫ్ డిసిప్లిన్ మరియు లక్ష్యం పై ఫోకస్డ్‌గా ఉండలని డా. హరికాంత్ విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు .ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు .ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజు ,వైస్ ప్రిన్సిపాల్ నీతా రెడ్డి ,అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి.

**సూర్య పెద్దపల్లి**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఆర్యవైశ్య భవన్ లో మంగళవారం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అభిలాష్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నుండి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతామని, రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే యువతకు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పిరంగి రాజు, బొంకూరి పవన్, యమ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి మదాసి శ్రవణ్ రాజ్, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్, కక్కెర్ల సందీప్, మంథని, రామగిరి మండలాల అధ్యక్షులు శైలెందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీకృష్ణకు పెద్దపెల్లి ఎంపీ టిక్కెట్ ఇవ్వాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాఠకుల మహేష్**

**సూర్య జూలపల్లి**



గడ్డం వంశీకృష్ణకు పెద్దపెల్లి ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాఠకుల మహేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీగా, కేంద్ర మంత్రిగా గడ్డం వెంకటస్వామి చేసిన అభివృద్ధి పనులు, ఎంపీగా గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన అభివృద్ధి పనులు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బీద ప్రజలకు నేటికీ చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోగల అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం విధితమే పార్లమెంట్ పరిధిలో ప్రజా బలం మెండుగా ఉన్న యువ నాయకునికి ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం కలిసి కట్టుగా పని చేయాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ:**



సింగరేణి సంస్థ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం కలిసి కట్టుగా పనిచేయాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగ మించడం కోసం ఆర్జీ-3 ఏరియా లోని ఓ.సి.పి-1 ఉపరి తల గనిలో మంగళ వారం ప్రొడక్షన్ డేను నిర్వహించారు. ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం ప్రొడక్షన్ డే లో పాల్గొన్న ఆపరేటర్స్ మరియు ఉద్యోగులకు ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ , ఏఐటీయూసీ ప్రతినిధి డి. టి.రావు, ఐఎన్టియుసి ప్రతినిధి జీ.తిరుపతి లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రికార్డులను తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామ పంచాయతీ రికార్డుల ను ఎంపీడీవో శైలజ రాణి పరిశీలిం చారు. అదే విధంగా పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సమ్మి రెడ్డి, కార్యదర్శి కొండ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు నిబంధనలు పాటించండి

**-ఎంపీడీఓ శైలజ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామపంచాయతీలో గొడలపై ఉన్న వాల్ పోస్టర్లను ఎంపీడీవో బి. శైలజ రాణి ఆదేశాలతో గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు.మంగళవారం బుధవారం పేట గ్రామ పంచాయతీలో ఆమె పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గ్రామంలో ఉన్న వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలు కనపడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలవుతున్న దృష్ట్యా, నిబంధనలు పాటించాలని ఆమె కోరారు. ఆమె వెంట ఎంపీఓ సమ్మి రెడ్డి, కార్యదర్శి కొండ శ్రీధర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి రాజ్ ఠాకూర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చెరుకు బుచ్చిరెడ్డి, మోహిద్ సన్నీ, కాంపెల్లి సతీష్, బెల్లంకొండ రవీందర్ రావు, గుంపుల ఓదెలు యాదవ్, హమీద్, కొలిపాక వీరస్వామి, కుల్ల వెంకటేశ్వర్లు, బిక్కినేని నరసింగరావు, రాచకొండ కోటేశ్వర్లు, మహంకాళి అంజయ్య, దాసరి ఎల్లయ్య, ముజాహిద్, మల్లేష్, తిరుపతి, యుగంధర్, పులి మహేష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ భూభాగాన్ని ఆంధ్రకు దారాదత్తం చేసిన నరేంద్ర మోడీ సర్కార్

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలోని ఏడు మండలాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రావడంతోనే ఆంధ్రప్రదేశ్ కు ధారాధాత్తం చేసిందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుఅన్నారు మంగళ వారం పట్టణంలోని ఆయన స్వగృహం "జువ్వాడి భవన్ "లో విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ యూపీఏ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని, ఆ తర్వాత కేంద్రంలో అధికారము లోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఏడు మండలాలను గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్ర ప్రాంతంలో కలిపి వేసిందని దుయ్యబట్టారు .విభజన సమయంలో ఆనాటి



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ కోచ్ ఫ్యాక్టరీఐ టి ఐ ఆర్ లాంటి ఎన్నో విభజన హామీలు పొందుపరిచిందని ఆ తర్వాత మోడీ ఆ హామీలను తుంగలో తొక్కాడని అన్నారు ఆనాడు అత్యున్నత చట్ట సభైన పార్ల మెంటు సాక్షిగా ప్రధాన మంత్రినరేంద్ర మోడీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేంద్రంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిని చంపి బిడ్డను వేరు చేసింది అని తెలంగాణ ఏర్పాటుపై తన అక్కసు ను వెళ్లగక్కాడని అన్నారు .కేంద్రంలో 2014లో అధికరానికి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం ఈ రోజు వరకు తెలంగాణ ప్రాంతానికి ఏమి చేసిందో చెప్పాలని జువ్వాడి కృష్ణారావు సూటిగా ప్రశ్నించారు.బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని పేద వాడి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుందని దఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సాధిస్తుందని నిజామాబాద్ లోక్ సభ పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు సైనిక స్ఫూర్తితో శ్రమించాలని జువ్వాడ కృష్ణారావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎంసిసిల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలికి సెర్ప్ సిబ్బంది సన్మానం



**సూర్య జగిత్యాల**

రాష్ట్ర సెర్ప్ ఎంసిసిల యూనియన్ ఉపాధ్యాక్షురాలుగా నియమితులైన జగిత్యాల రూరల్ మండల ఎంఎస్సిసి. బాలె మరియాని మండల సెర్ప్ సిబ్బంది మండల సెర్ప్ కార్యాలయంలో మంగళవారం పూల బొకే, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఏపియం వి.గంగాధర్, సి.సి.లు రవీందర్, గంగారాం, విద్యాసాగర్, శ్రీనివాస్,సమాఖ్య అధ్యక్షులు సత్తవ్వ, గంగ భవాని, సిబ్బంది పద్మ,జల, రాజ్యలక్ష్మి,సురేందర్, అశోక్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పోరండ్ల సొసైటీ సర్వసభ్య సమావేశం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ (8వ డివిజన్) లో మంగళవారం పోరండ్ల ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) 66వ అర్థ-వార్షిక సర్వసభ్య సమావేశాన్ని సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా అర్థ-వార్షిక నివేదికను సొసైటీ కార్యనిర్వహణ అధికారి కళ్లెం చొక్కారెడ్డి చదివి వినిపించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్లు, రైస్ రైస్ మిల్లులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నూతన గిడ్డంగులు, భవన,ఇతర నిర్మాణాలు, రుణాలు, డిపాజిట్లు, ఆదాయ, వ్యయాలపై సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు.దీనిపై వెంటనే స్పందించిన చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి మాట్లాడుతూ...సొసైటీ అభివృద్ధి పనులకు అయిన ఖర్చు వివరాలు, రుణాలు, ఆదాయ, వ్యయాల పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణలతో కూడిన సమాధానాలు ఇచ్చారు. అనంతరం సొసైటీ, సభ్యులు, రైతుల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని సర్వ సభ్యుల ఆమోదం మేరకు పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో చైర్మెన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సల్ల శారద- రవీందర్, మాజీ చైర్మన్లు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎస్.ఎల్ గౌడ్, ముస్కు మోహన్ రెడ్డి, సహకార సంఘాల యూనియన్ లెక్చరర్ వెంకటేశ్వర్లు,ఆడిటర్ హైమద్ అలీ, డైరెక్టర్లు రెడ్డి అంజిరెడ్డి, జాప మునీశ్వరి, బిజిలి ఎల్లయ్య, గోపు మల్లారెడ్డి, ఆశోద కుమార్ స్వామి, నాంపల్లి ఆంజనేయులు, సూదగోని ఆంజనేయులు గౌడ్, బూడిద మధునమ్మ, గంకిడి చిన్నసత్యనారాయణ రెడ్డి, నిర్వాహణాధికారి కళ్లెం చొక్కా రెడ్డి, కంది అశోక్ రెడ్డి లతో పాటు ప్రజాప్రతినిధులు, సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టిల్ జీనియస్ విద్యార్థుల మాక్ పోలింగ్

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియాస్ హైస్కూల్ లో విద్యార్థుల అవగాహన కోరకు మంగళవారం రోజు మాక్ పోలింగ్ మాక్ పార్లమె ంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఏవిధంగా ఓటు వేసి ప్రతినిధులను ఎలా ఎన్నుకుంటారో హైస్కూల్ పిల్లలు మాక్ పోలింగ్ కార్యక్రమం ద్వారా తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఓటును వినియోగించుకున్నారు. అదే విధముగా 5 వ తరగతి పిల్లలచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి పార్లమెంట్లో ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు అధికారపక్షం ఏవిధముగా సమాధానం ఇస్తుంది,చర్చించిన అంశాలపై బిల్లు ఎలా పాస్ చేస్తారు అనే అంశంపై విద్యార్థులు కార్యక్రమాన్ని చక్కగా ప్రదర్శించారు.కరస్పాండెంట్ బండి మహాదేవ్ మాట్లాడుతూ మాక్ పోలింగ్, మాక్ పార్లమెంట్ లో పాల్గొన్న పిల్లలకు బహుమతి ప్రదానం చేసి కొనియాడారు. ఈ కార్యక్రమములో హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ కొత్త వినోధ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణ సంఘం కార్యవర్గానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సన్మానం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల నాయి బ్రాహ్మ ణ సంఘం నూతన అ ధ్యక్షులు పెండెం మహేం దర్ తో పాటు కార్యవర్గ సభ్యులను జగిత్యాల ఎమ్మె ల్యే, పట్టభద్రుల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు అభినందించారు. మంగళవారం జగిత్యాలలోని ఇందిరా భవన్ కు వెళ్లిన అధ్యక్షులు పెండం మహేందర్ , సంఘ సభ్యులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్, సంఘ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను మహేందర్ తో పాటు, సభ్యులు, సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల నూతన కార్యవర్గం అధ్యక్షులు పెండ మహేందర్ , ఉపాధ్యక్షులు మర్రిపల్లి గంగ రాజం , ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి మరిపెల్లి సాగర్ , కోశాధికారి రాచర్ల శ్రీనివాస్ , ముఖ్య నాయకులు మానాల కిషన్ , గంగిపల్లి శంకర్ , బ్యాండ్ రాచమల్ల బాలరాజు , కొదురుపాక నారాయణ , రాచర్ల విజయ్ , పెండెం గంగారం , పెండెం గంగాధర్ ఫ్రెష్ దరి, పెండెం గంగాధర్ , గంగోత్రి గంగాధర్ , లారీ పెండెం గంగారం దేవి శ్రీ, కొమురవెల్లి భూపతి, చిట్యాల కిష్టయ్య, ముడపెల్లి అంజన్న, వెల్తుళ్ల నాగేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లికి ప్రభుత్వ విప్ పూజలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత తల్లి పోచమ్మ తల్లిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భముగా ఆలయ పూజారులు ప్రభుత్వ విప్ ను పూర్ణ కుంభముతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేద మంత్రములతో ఆశీర్వదించారు. ఈ సందర్భముగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే, శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దయతో జగిత్యాల జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషములతో సుభిక్షంగా ఉండాలని, జగిత్యాల జిల్లా వేగముగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, రాష్ట్ర నాయకులు బండ శంకర్, వర్తక సంఘం అధ్యక్షులు కమటల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్, కౌన్సిలర్ ములస్తం లలిత మునిందర్, ఆలయ నిర్వాహకులు మల్లికార్జున్, గంగాధర్, ఐలా చంద్ర ప్రకాష్, రేపల్లె హరికృష్ణ, గాజోజు రాజ గోపాల చారి, రాఘవ చారి, నాగామల్ల మనోహర్, తుమ్మనపెల్లి సుగుణకర్, ఆలయ పూజారి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### - కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి మంగళవారం అదే గ్రామానికి చెందిన తీగల నాగరాజు తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్లిన పోలీసులకు అడ్డుపడగా ఆ ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ తో పాటు యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండలములో మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ఈనెల 22న ఇసుక వేలం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు నాలుగు ట్రాక్టర్ల ఇసుకను హుజురాబాద్ కోర్టు ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఇంచార్జి తహాశీల్దార్ నిజామొద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నాలుగు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కోర్టుకు పంపించారు. వేలం లో పాల్గొనే వారు ఒక్కో ట్రిప్పుకు 1800 ల చొప్పున ఈ నెల 22న మధ్యాహ్నం 12గంటల లోపు డిపాజిట్ చేయాలని ఇంచార్జి తహాశీల్దార్ కోరారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ ఏఈ మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ కిందివాడకు చెందిన రిటైర్డ్ ఏఈ మునిగంటి వెంకటేశ్వర్లు (62) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో ఏఈ గా పనిచేసి పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలడు. వెంకటేశ్వర్లు మృతి పట్ల రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు ఉస్మాన్ పాషా, శివరాత్రి ఈశ్వరయ్య, విష్ణుదాసు గోపాలరావు, రావుల పుల్లాచారి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, మునీరుద్దీన్, కొలిపాక సారయ్య, సారంగపాణి, కూరపాటి యాదగిరి, శిల్పి శ్రీనివాస్, వేణు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## రైతులకు ఆయిల్ పామ్ పంటపైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**



మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఆయిల్ పామ్ వివిధ పంట పైనయాసంగి లో కూరగాయలు సాగు పైచీడ పీడలనివారణ పైన అవగాహన కల్పించారు పొలాసప్రాంతీయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ కవిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరిలో సాగు మెలకువలు పైన యాసంగి కూరగాయలు సాగు చీడ పీడల నివారణ పైన రైతులకు పలు సూచనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల కారుణ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లో 6 చెక్ పోస్టులు ఏర్పాటు

**- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ చర్యలు - ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లో 6 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం తంగాలపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మద్యం,డబ్బు ఇతర వస్తువుల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ స్టేజ్ వద్ద,ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావ్ పల్లి వద్ద,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫజుల్ నగర్ వద్ద, బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక వద్ద, రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మనాల క్రాస్ రోడ్ వద్ద మొత్తం ఆరు చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ డబ్బు తీసుకువెళ్లినట్లయితే సీజ్



చేయడం జరుగుతుందిని ఎస్పీ తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళుతున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు.నగదుకు సంబం ధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామనికి చెందిన మంచాల రమేష్ వారం రొజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సమాచార%శీ% తెలుసుకున్న యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి దాతల సహకారంతొ మంగళవారం తడగోండ గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి ఫౌండేషన్ ద్వార 50 కిలోల బియ్యం అందజేశారు. రమేష్ కూతురు చదువు కు సంబంధించి నోట్ బుక్స్ స్టడి మెటిరియల్స్ కుడా ఫౌండేషన్ ద్వార అందజేస్తామని పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర రాజు, వాట్సాప్ స్టార్ సోషల్ మీడియా రిపోర్టర్ బుర్ర సోము, ముదాం కమలాకర్, చేపురి మహిపాల్, మంచాల శ్రీనివాస్, మంచాల నీకిల్ , పౌండేషాన్ సభ్యులు పసికంటి మహేష్ , తిరుపతి, నాగరజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగీలం షాడోను అభినందించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగీలం "షాడో" ను బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినం దించారు. మొయినాబాదులోని పోలీసు శిక్షణా కేంద్రంలో 9 నెలల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలం షాడోను సిరిసిల్ల జిల్లాకు కేటాయించారు. ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన షాడో జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు.పోలీస్ జాగీలం షాడోకి హ్యాండ్లర్ గా వ్యవహారిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ యాదవ్ తో పాటు ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 6 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాగిలాల సంరక్షణ,వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలించే లారీలను పట్టుకున్న కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై

**- ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్ల బైండోవర్. - మూడు లారీలను మైనింగ్ శాఖకు అప్పగించిన పోలీసులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లిలో అక్రమంగా ఇసుక తరలిం చేందుకు వేచి ఉన్న లారీలను కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యా దవ్ తన పోలీసు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండ లంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో సోమవా రం రాత్రి అక్రమంగా ఇసుక తరలించేందుకు గ్రామ శివారులో వేచి ఉన్న మూడు లారీలను ఖచ్చితమైన సమాచారం మేరకు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. లారీల్లో ఇసుకను తరలించేందుకు జెసిబిల సహాయంతో గత కొన్ని రోజులుగా తరలిస్తున్నారని సమాచారం మేరకు రాత్రి వేళల్లో తనిఖీలు చేయగా అక్రమంగా ఇసుకను తరలించే మూడు లారీలు పట్టుబడ్డాయన్నారు. అనంతరం లారీ డ్రైవర్లను విచారించగా పెద్దరా తుపల్లి మానేరు ఇసుకను అక్రమంగా లారీలో లోడ్ చేసి హైదరాబాద్ కు తరలించి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు వెల్లడయిం దన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టప రమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు. పట్టుకున్న లారీలను జిల్లా మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం గ్రామంలోని అక్రమంగా ఇసుక తరలించే అనుమానితులు ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లను బైండోవర్ చేసానని ఎస్సై బి ఓంకార్ యాదవ్ తెలిపారు.





# ప్రభుత్వానికి కనువిప్పు కలిగించు

**- పవర్లూమ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని విగ్రహానికి వినతి పత్రం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించి నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిరిసిల్ల పట్టణంలోని నేతన్న విగ్రహానికి సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ సంక్షోభం వల్ల సిరిసిల్లలో ఉపాధి కోల్పోయిన నేతన్నలందరికీ తక్షణ సహాయం కింద 10 వేలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులను ఆదుకోవడానికి వెంటనే బతుకమ్మ చీరల ప్రభుత్వ ఆర్డర్లు అందించి నిరంతరం ఉపాది కల్పించాలని కోరారు. వర్కర్ టూ ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలన్నారు. గతంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరలకు సంబంధించి కార్మికులకు రావలసిన 2022 ,23 సంవత్సరాల 10 శాతం



యారన్ సబ్సిడీ వెంటనే అందించాలన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి సమస్యలన్నింటినీ పరిష్కరించె దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను సాధనకు చేపట్టవలసిన కార్యాచరణ పై చర్చించేందుకు పవర్లూమ్ అనుబంధ రంగాల కార్మికులందరూ బుధవారం ఉదయం 10 గంటల వరకు బి.వై. నగర్ లోని సిఐటియు ఆఫీస్ వద్దకు రావాలని కోడం రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు రమేష్ , సబ్బని చంద్రకాంత్ , మోర తిరుపతి , రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం ఆర్ ఎస్ పి బాటలో కొంకటి శేఖర్

**సూర్య బోయినపల్లి**

బహుజన సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పదవికి రాజీనామా చేసిన కొంకటి శేఖర్. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీసుకున్న ఏ నిర్ణయానికైనా నేను కట్టుబడి ఉంటూ, ఆర్.ఎస్.పి బాటలో నడుస్తానని తెలియజేస్తూ, ఇన్ని రోజులు నాకు సహకరించిన బీఎస్పీ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఇకపై కేసీఆర్ నేతృత్వంలో తేలంగాణ పునర్నిర్మానం కోసం పాటు పాడుతాం కొంకటి శేఖర్ అన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా ఆర్థిక సాయం అందజేసిన

**- కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు..**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మంచాల రమేష్ మృతి చెందగా. మృతుని కుటుంబం నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ స్పందించి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అందజేసిన వారిలో బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ముదం శ్రీనివాస్,మండల బీసీ సెల్ అధ్యక్షులు హరికృష్ణ,ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, మహమ్మద్ హుస్సేన్, గుడి శేఖర్ రెడ్డి, కాడే భాస్కర్,మండల శ్రీనివాస్, ఎండి రఫీ,కొండం శ్రీనివాస్ రెడ్డి, గూడ శ్రీనివాస్ రెడ్డి, పెండ్లి నాగరాజ్,మండల నరేష్, కొండ శంకరయ్య, ఎర్ర రవి ,తడగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం

**- కళ్యాణ మహోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదాగ్నిల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తల్లి దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు, నాయకులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**-పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ అఖీల్ మహాజన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రతి ఎన్నికను ఒక కొత్త ఎన్నికగా మాత్రమే పరిగణించాలని, ఎన్నికల కమీషన్ కేటాయించిన విధులను ఎటువంటి అలసత్వం వహించకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏ చిన్న పొరపాటు జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 547 పోలింగ్ కేంద్రాలు 57 సెక్టర్ల పరిధిలో వస్తాయని, సదురు పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేలా సెక్టార్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ లను ముందస్తుగా పోలీసు అధికారులతో కలిసి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహించడంలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, అర్హులైన వారిని ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేయడం నుంచి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పన, సకాలంలో పోలింగ్ రిపోర్ట్ లో అందజేయడం, రిజర్వ్ ఈవీఎం యంత్రాల నిర్వహణ, పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మొరాయిస్తే వెంటనే నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేయడం వంటి అనేక బాధ్యతలను సెక్టార్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు .బాధ్యతల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్క సెక్టార్ అధికారి తెలుసుకొని వాటి ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న ఎస్పీ అఖీల్ మహాజన్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో నియమ నిబంధనల పై అధికారులకు పట్టు ఉండాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించ వద్దని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా అధికంగా ఇబ్బందులు వచ్చిన ప్రాంతాలను, పోలింగ్ కేంద్రాల పరిధి గుర్తించి నివేదిక సమర్పించాలని, సదరు పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాల కింద పరిగణించి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యానాయక్ , సిరిసిల్ల , వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రమేష్, రాజేశ్వర్, సెక్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

**- మంచి మార్కులు సాధించి జిల్లాకు పేరు తేవాలి**

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, హుజురాబాద్**
పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు అధికారులు కల్పించాలని, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం ఆమె హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న10వ తరగతి పరీక్ష కేంద్రంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షా కేంద్రంలో విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎంత మంది పరీక్ష రాస్తున్నారు, ఎందరు హాజరయ్యారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరీక్షల చీఫ్ సూపరి ంటెంట్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్ాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వాటి వల్ల నీరసం నుంచి విద్యార్థులకు ఉపశమనం కలుగుతుందని, బలం చేకూరుతుందని అన్నారు. పరీక్ష కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. సీసీ కెమెరాల పని తీరును ఆమె పరిశీలించారు. పరీక్ష జరిగే సమయంలో అధికారులు అంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ విజయ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ మేరీ శోభారాణి, డిఓ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనశక్తి నక్సలైట్ల పేరుతో బెదిరించిన వ్యక్తి అరెస్టు

**- వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి**



**సూర్య కోనరావుపేట**
జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్న చేన్నమనేని పురుషోత్తం రావు ను కోనరావుపేట పోలీసులు మంగళవారం రిమాండు కు తరలించినట్లు వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన అతను జనశక్తి అరుణోదయ సంస్థలో పని చేస్తున్నానని చెప్పి పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నందున అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జనశక్తి పేరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో గానీ, జిల్లా పోలీస్ కార్యాలయంలో గానీ సమాచారం అందించా లని సూచించారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.

## కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల జాబితా వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ ,టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా తో పాటుగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు.వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని , ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.



## జాతీయ రహదారి నిర్మాణానికి భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టుటకు భూ సర్వే నిర్వహించి శనివారం లోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులు జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణకు సంబంధించి భూ సర్వేను అధికారులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా నష్టపరిహారం అందుతుందని, ప్రభుత్వం ప్రకటించే పరిహారం పట్ల రైతులకు సంతృప్తి కలగని నేపథ్యంలో వారు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ భూ సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం కోసం “సువిధ” ద్వారా దరఖాస్తు చేసుకోండి

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
భారత ఎన్నికల కమీషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు అనౌన్స్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో మాడల్ కోడ్ అమలులోకి వచ్చినదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున IDOC మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ ప్రకటించిన దరిమిలా రాజకీయ పార్టీలు వారి ప్రచారం నిర్వహణలో భాగంగా ప్రచార వాహన, మైకు, ఇతరత్రా అనుమతి లకు సింగిల్ విండో పద్ధతిలో సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కర పత్రాలు, ఫ్లెక్సీ లు, ఇతర ప్రచార సామాగ్రిల అనుమతులకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా



వ్యాప్తంగా 7,09,311 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 3,40,627 మంది పురుషులు, 3,68,650 మంది స్త్రీలు, 34 మంది థర్డ్ జెండర్ లు ఉన్నారని తెలిపారు. దివ్యంగులు 31,954 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో పట్టణ ప్రాంతాలలో 201, గ్రామీణ ప్రాంతాల్లో 584 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూం నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు. అత్యవసర, ఇతర సేవలకు 1800 425 7620 కంట్రోల్ రూం నెంబర్ కు, 1959 హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. మాడల్ కోడ్ అమలుకు 18 ఫ్లయింగ్ స్క్వాడ్, 18 స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్ లు, 18 మాడల్ కోడ్ అధికారులు, 6 వీడియో వీవింగ్ టీమ్ లు, 91 సెక్టరల్ అధికారులను నియమించామని, 7 అంతర్ జిల్లా చెక్ పోస్టు లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించెందుకు రాజకీయ పార్టీల ప్రతినిదులు సహకరించాలని కోరారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి పవర్ పాయింట్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి, అనుమతులు, వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, డిప్యూటీ ceo రఘువరన్, రాజకీయ పార్టీల ప్రతినిదులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు సమన్వయంతో విజయవంతం చేయండి

**- అడిషనల్ కలెక్టర్ దివాకర**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ధర్మపురి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. మంగళవారం %×ణూజ% లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలు జరిగే రోజులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగాన్ని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖులు, ముఖ్యులు దర్శనానికి వచ్చే సమయంలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్య దేవాలయం, శివాలయంలలోకి




వెళ్ళే భక్తులను క్యూ లైన్ నిర్వహణకు అవసరమైన పోలీస్, వాలంటీర్లను నియమించడం జరుగుతుందని, వాహనాల పార్కింగ్ నకు బ్రాహ్మణ సంఘం, హరిత హెూటల్ ప్రక్కన గల ప్రాంతాలలో పార్కింగ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఎమర్జెన్సీ పార్కింగ్ కు జూనియర్ కళాశాల, నక్కల పేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయం, మంగళ్ గడ్డ, కమ్యూనిటి హెల్త్ సెంటర్, నిఫ్ కాలేజి, బస్టాండ్ ప్రాంతాలలో మెడికల్ క్యాంపు లను నిరంతరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన కొన్ని ప్రాంతాలలో చలి వెంద్రాలు ఏర్పాటు చేయాలని, త్రాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. తెప్పోత్సవం, డోలోత్సవం జరిగే కోనేరు ప్రాంతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా



బారికేడింగ్ చేపట్టాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. అన్నదాన కార్యక్రమాలు జరిగే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని, క్యూ లైన్ మెయింటేన్ చేయాలని అన్నారు. సంతోషి మాట వి.ఐ.పి. ఘాట్, మంగళ్ గడ్డ ఘాట్, హరిత హెూటల్ వెనుక భాగాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, దేవస్థానం ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. స్వామివారికి జరిగే కార్యక్రమాలను పట్టణంలో వివిధ ప్రాంతాలలో చూసేందుకు ఎల్.ఈ.డి. స్క్రీన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జాతర జరిగే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతరలో స్వామివారి దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రవాణ సౌకర్యాలకు ఆర్టీసి బస్సులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆపదలో ఆదుకునేందుకు, విద్యుత్ షాట్ సర్క్యూట్ ను అదుపు చేయడానికి అగ్నిమాపక వాహనాలను సిద్దంగా ఉంచాలని అన్నారు. జాతర సమ యాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగ కుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పట్టణంలో శానిటేషన్ కార్యక్రమాలను, మున్సిపల్, పంచా యతీ అధికా రుల నేతృత్వంలో నిర్వహించాలని అన్నారు. ఆయా విధుల నిర్వహణకు నియమిం చిన అధికారులకు అవసరమైన కింది స్థాయి ఉద్యోగులను కేటాయించడం జరిగిందని తెలిపా రు. ఈ సమావేశంలో డిఎస్పి రఘు చందర్, జగిత్యాల ఆర్డిఒ మధు సుధన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షులుగా సాయ గౌడ్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల గౌడ సంఘము ఆధ్వర్యంలో నూతన మండల గౌడ సంఘము కార్యవర్గాన్ని జిల్లా గౌడ సంఘము అధ్యక్షుడు మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్.చంద్రశేఖర్ గౌడ్ ప్రకటించారు.మండల అధ్యక్షుడు గా ఉత్కమ్ సాయ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శిగా జోగినిపెల్లి తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులుగా కొత్తకొండ లింగం గౌడ్,నాగుల మల్లయ్య గౌడ్, కోశాధికారి గా బొంగోని బుమాగౌడ్,ముఖ్య సలహదారులుగా కైరి ముత్తయ్య గౌడ్,అనుపురం శ్రీనివాస్ గౌడ్, బత్తిని రాజేశం,పాలకుర్తి రవి, దిండిగాల రామస్వామి గౌడ్,బత్తిని వెంకటేష్ గౌడ్, కార్యవర్గం సభ్యులు గా జోగినిపెల్లి సురేందర్, గుర్రాల రాజేశం,గడ్డం రాజేశం గౌడ్,పాలకుర్తి వెంకటేష్ గౌడ్,బొంగు రాజు గౌడ్,గరపెల్లి శ్రీనివాస్ గౌడ్,తిరుమల రవి



గౌడ్,గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు.వీరిని జిల్లా గౌడ సంఘము అధ్యక్షుడు డా.చంద్రశేఖర్ గౌడ్,జిల్లా మెంబర్ అల్లకొండ సాయగౌడ్ లు అభినందించారు.

# జేఎన్టీయూలో జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన జీ ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సామాజిక బాధ్యతలో భాగంగానే మంథని జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాలకు సహాయ సహకారాలు అందిస్తామని, ఇది భవిష్యత్తులో ను కొనసాగుతుందని సింగరేణి సంస్థ ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు హామీ ఇచ్చారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బి-జోన్ స్థాయి క్రికెట్ పోటీలను జీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రాంభించారు. క్రీడాకారులను పేరు పేరునా పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్లనే శారీరక దృఢత్వం వస్తుందన్నారు. శరీరం గట్టిగా ఉంటేనే మనస్సు గట్టిగా ఉంటుందన్నారు. తాను సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గా ఉన్న సమయం లో క్రీడా మైదానంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, చివరి పీరియడ్ ను పూర్తిగా క్రీడలకే కేటాయించామని, ప్రతి ఒక్కరినీ క్రీడల్లో పాలుపంచుకునేలా చేశానని గుర్తు చేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి తో ఆడి మనసులు గెలుచుకోవలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా: చెరుకు శ్రీధర్ రెడ్డి కళాశాలకు చెందిన క్రీడాకారులను అభినందించారు. అన్ని రకాల కష్టాలను అధిగమించి చక్కటి టోర్నమెంట్ ను నిర్వహిస్తూ, దూర ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల



సౌకర్యాలు కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బీ జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మంథని జేఎన్టీయూ జట్టు ఆడిన రెండు మ్యాచ్ ల్లో గెలుపొంది సెమీ ఫైనల్ కు చేరుకుంది లీకమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న పోటీల్లో మొదటి మ్యాచ్ లో మంథిని జట్టు వరంగల్ కు చెందిన బిట్స్ కళాశాలపై 34 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 141 పరుగులు చేసింది. కెప్టెన్ నాగకృష్ణ 67, మహంత్ 25 పరుగులు చేయగా మురళి రెండు వికెట్లు తీశారు. బిట్స్ కళాశాల నిర్వితటువంటి ఓవర్లో 5 వికెట్ల కోల్పోయి 107 పరుగులు చేసింది. ఎం.ధీరజ్ 35 పరుగులు చేయగా అక్షయ్ రెండు వికెట్లు తీశారు. నాగకృష్ణకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపికైనారు. మరో మ్యాచ్ లో బిట్స్ కళాశాల జట్టు పెద్దపల్లి కి చెందిన మదర్ థేరిసా కళాశాలపై మూడు వికెట్ల తేడాతో గెలిచింది. మదర్ థేరిసా జట్టు 77 పరుగులు చేయగా బిట్స్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. ఎం ధీరజ్ 26, పవన్ 27 పరుగులు చేయగా విజయ్ ఫోర్ వికెట్స్ తీశారు. పిచ్చుక చెందిన వరప్రసాద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైనారు. లీడ్ చివరి మ్యాచ్ లో మంత్ అని జట్టు మదర్ తెరిసా జట్టు పై 8 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మదర్ తెరిసా జట్టు 8 వికెట్లకు 72 పరుగులు చేసింది. విజయ్ 23 పరుగులు చేయగా అక్షయ్ కుమార్ 2 వికెట్లు తీశారు. అనంతరం రెండు వికెట్లు కోల్పోయే లక్ష్యాన్ని మంథని జట్టు చేదించింది. అక్షయ్ కుమార్ 37, మహంత్ 20 పరుగులు చేశారు . మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అక్షయ్ కుమార్ ఎంపికైనారు. ఆడిన రెండు మ్యాచ్ లో గెలిచి మంథని జట్టు గెలిచి సెమీ ఫైనల్కు చేరుకుంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఈఈ విభాగ అధిపతి అర్.దుర్గా రావు, డిఇఇ సతీష్, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణ రెడ్డి, సునీల్, నర్సింహ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని , రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని, రంజాన్ పర్వదినం నాడు మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట సైతం వాణిజ్య సముదాయాలు తెరిచేందుకు అనుమతించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవా లని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని , గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న చెన్నూరు ఎమ్మెల్యే

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్టాపన

**- విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న అడ్లూరి**

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం



ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి విగ్రహం పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని మొక్కుకొని ముడుపు కట్టానని, అమ్మవారి దయతో, ప్రజల దీవెనతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఎటువంటి విఘ్నాలు రాకుండా అమ్మవారు చల్లగా చూడాలని ఆయన మొక్కుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, రాష్ట్ర ప్రజలపై అమ్మవారి చల్లని దీవెనలు ఎల్లవేళల ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎటువంటి అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, ఎంపీటీసీ గంగాధర్, అప్పం తిరుపతి, సుముక్, రంగు అశోక్, ఎదులాపురం మహేందర్ చారి, గునిశెట్టి కాశినాథం, ఎర్రవెని బాపు, జెల్ల సాయి ,అయిత రత్నాకర్ ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర భీమయ్య గౌడ్, స్థానిక నాయకులు, గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్లలో దేశ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం చేసిన కృషి ప్రజల మనసులో నిలిచాయి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి ప్రభుత్వం గత పది ఏళ్లుగా దేశ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు, చారిత్రక నిర్ణయాలు ప్రజల మనసులో చెరగని ముద్రను వేశాయని, నేడు జనం గుండెల్లో బిజెపి ఉందని, గల్లీ నుండి ఢిల్లీ దాకా ఒకే మాట వినిపిస్తుందని, అది ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏం చేసిందని మాట్లాడే రాజకీయ పార్టీలు, ఇప్పటికైనా బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. 2014 ముందు ఆ తర్వాత అనే విధంగా బిజెపి ప్రభుత్వం దేశాన్ని మార్చిందని, నేడు భారతదేశం అన్ని విషయాల్లో ప్రపంచంతోనే పోటీ పడుతుందన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు చేపట్టిన అభివృద్ధి పనులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో ముఖ్యంగా దివ్యరాముని భవ్య



రామమందిరం, ఆర్టికల్ 370 రద్దు భారత్‌లో కాశ్మీర్ విలీనం, జీడీపీ -3.8 ట్రిలియన్ (2014 ముందు కంటే రెట్టింపు), ప్రపంచ ఆర్థిక ర్యాంక్ - 2014 లో ఉన్న 10 వ స్థానం నుండి 5 వ స్థానానికి చేరిందని అన్నారు. 80 కోట్ల పేదలకు ఉచిత రేషన్,పొరుగు దేశాలలో మైనారిటీలపై జరిగే అణచివేత/ అఘాయిత్యాలకు ముగింపు పలికేందుకు సి ఏ ఏ ని అమల్లోకి తీసుకురావడం,జీఎస్టీ అమలు, రైతులకు సబ్సిడీపై ఎరువుల పంపిణీ, పెట్టుబడి సాయం, నగదు బదిలీ , ఉగ్ర/నకిలీ నగదు చలామణిని అంతం చేయడానికి డీమోనిటైజేషన్అటల్ సేతు-భారతదేశంలో అతి పొడవైన సముద్ర వంతెన,సుదర్శన్ సేతు-భారతదేశంలో అతి పొడవైన కేబుల్ వంతెన,చీనాబ్ వంతెన-ప్రపంచంలోకెల్లా ఎత్తైన రైల్వే వంతెన, అటల్ టన్నెల్-ప్రపంచంలోనే అతి పొడవైన హైవే సొరంగం, దేశంలో టెర్రరిస్ట్ దాడులకు ముగింపు, పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్స్ ,ఉగ్రకేంద్రాల ధ్వంసం ,పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో ఎయిర్‌స్ట్రైక్స్‌తో ఉగ్రమందను మట్టుబెట్టడం, గాల్వాన్లో చైనాను చావుదెబ్బ తీయడం,కతార్ ఉరిశిక్ష విధించిన 8 మంది నేవీ అధికారులను శిక్ష నుంచి తప్పించి క్షేమంగా వెనక్కు తీసుకురావడం,ప్రభుత్వ నగదు బదిలీలను నేరుగా రైతులు/లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం ద్వారా, నిధుల దుర్వినియోగం ఆపి ప్రభుత్వ ఖజానాకు వేలాది కోట్ల ఆదా చేయడం,చంద్రయాన్-3 విజయం తదితర పనులు ప్రజల మనసులో నిలిచి పోయాయి. దేశ భవిష్యత్తు కోసం అవసరమైన అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు వారి ప్రచారం కోసం అవసరమైన అనుమతులు పొందాలని, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదు అని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం

**సూర్య -కోరుట్ల**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు అన్నారు. మంగళవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ నర్సింగరావును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అల్లాడి శ్రీనివాస్, కోటగిరి ప్రసాద్ ,లింగ ఉదయ్, నేతి శ్రీకాంత్ ,రంజిత్ ,మంచాల మహేష్ ,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పుర్ మండలం గుండారం గ్రామంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతు వేదికల నుంచి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడి అవగాహన కల్పించారు. వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త డాక్టర్ బి.శ్రీనివాస్ రైతులకు వివరించారు. అనంతరం రైతుల యొక్క సందేహాలను తీర్చడం జరిగింది. ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువలు గురించి డాక్టర్ రాజశేఖర్ వివరించడంతో పాటుగా రైతుల సందేహాలను తీర్చడం జరిగింది. వేసవిలో వివిధ కూరగాయ పంటల్లో వాడే పురుగు మందుల వివరాల గురించి డాక్టర్ కే.కవిత వివరించారు. ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమగు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు మరియు అధికారులు మంథని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళి , ముత్తారం,రామగిరి,మండల వ్యవసాయ అధికారులు మంథని డివిజన్ అయా మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - అడవిని సందర్శించిన విద్యార్థులు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామలో గల శ్రీ వాణి టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున విద్యార్థినీ విద్యార్థులు వన సందర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ అడవులు పెంచడం వల్ల కాలుష్యాన్ని తగ్గించి, బావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని,వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, వర్షాలు కురవడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. చెట్లను నరికినట్లయితే ఆటవి శాఖ చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని, రైతులు వారి పొలం గట్లపై,బీడు భూముల్లో నీలగిరి,సరుకుడు చెట్లను నాటుకోవడం వల్ల అదనపు ఆదాయం సమ కోరుతుందని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటిలో పండ్ల చెట్లను పెంచుకోవాలని,వాటిని పెంచ`డం వల్ల తాజా పండ్లు లభిస్తాయని,వాటిని తినడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాం డంట్ అత్తినేని శంకర్,బీట్ ఆఫీసర్ నరేష్,బేస్ క్యాంప్ సిబ్బంది, ఉపాధ్యా యినిలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత పాలన అందించడంతోపాటు అభివృద్ధికి పెద్దపీట

## -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని, ముఖ్యంగా అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా తాను ముందుకు వెళ్లడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి మార్పు మొదలైందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అవినీతిరహిత పాలన అందించడమే లక్ష్యంగా ఏక్కడ కూడా అవినీతికి చోటు లేకుండా పారదర్శకంగా పాలనా అందించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా గోదావరిఖని పట్టణంలో జరగబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపడుతున్న రోడ్ల వెడల్పు కార్యక్రమానికి సహకరిస్తున్న వ్యాపారస్తులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారస్తులు నష్టపోకుండా చూస్తానని భరోసా ఇచ్చారు.



# నీతి మాటలు ఆపి నిజాయితీ నిరూపించుకో

## - మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు హితవు -విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

అధికారం పోయాక మాజీ ఎంపీ వినోద్ కుమార్ నీతి మాటలు వల్లిస్తున్నడని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుల పై నంగనాచి కబుర్లు చెబుతూ ఇంకా తెలంగాణ ప్రజలను వంచించడానికి ప్రయత్నం చేస్తున్నాడని అయిన ప్రజలు నమ్మక ప్రజల ప్రభుత్వం తెచ్చుకున్నారని స్పష్టం చేశారు. మాజీ ముఖ్య మంత్రి కి సన్నిహితుడైన వినోద్ కుమార్ మా కాంగ్రెస్ ఎమ్మెల్యే లను ప్రలోభ పెట్టి మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు అదేదో నీతులు ఆయనకు చెప్పలేవెందుకు , న్యాయవాది, పార్లమెంటు లో సభ్యుడైన అయిన నీవు రాజ్యాంగం గురించి నీకు తెలియదా , కాంగ్రెస్ కు నీతులు చెప్పే బదులు మీ కల్వకుంట్ల కుటుంబం కు ఎందుకు చెప్పలేవు. కాంగ్రెస్ ప్రభుత్వం ను కూలుస్తామని మీ పార్టీ ఎమ్మెల్యే లు కే టి ఆర్, కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేవు. లోపల కుట్రలు పన్నుతు పైకి సుద్దపూస మాటలు చెబుతూ బిజెపి తో కలిసి ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో కెటిఆర్, హరీష్ రావు మాదిరి ఎమ్మెల్యేల వద్దకు వెళ్ళి ప్రలోభ పెట్టడం లేదని,మీ నాయకత్వం పై విసుగు చెంది మా అభివృద్ధిని చూసి మా వైపు స్వశ్చందంగా వస్తున్నారని పేర్కొన్నారు.బి ఆర్ ఎస్ కథ ముగిసిందని వారికి అర్థమైందని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత మీ పార్టీ కనబడదని జోస్యం చెప్పారు. కరీంనగర్ ఎంపి గా ప్రజల బలంతో గెలవలేనని ముందుగానే ప్రతిమ మల్టీ ప్లెక్స్ లో డబ్బుల సంచులు దించి అవి పట్టుబడడం తో వాటితో నాకు సంబంధం లేదని బుకాయిస్తున్నడని అన్నారు. వినోద్ కుమార్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కరీంనగర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెదలు సత్యనారా యణ, పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, గోపిడి ధనంజయ రెడ్డి, ఆనంత రెడ్డి, పుండ్రా నారాయణ రెడ్డి, లోక నర్స రెడ్డి, బజాజ్ మహేష్, వర్ధినేని లింగారావు, పంబల శంకర్, దమ్మ తిరుపతి రెడ్డి తదతరులు ఉన్నారు.

